ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.08.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఆటంకాలను త్వరగా తొలగించి, సమయబద్ధంగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.
2. ఎన్నికల సమయంలో పట్టుబడ్డ నగదుకి సంబంధించిన కేసులపై ప్రాధాన్యత ప్రాతిపదికన దర్యాప్తు చేయాలని సుప్రీం కోర్టు అధికారులను ఆదేశించింది.
3. జార్ఖండ్ లో విద్యార్థుల నిరసన ప్రదర్శన కొనసాగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2024లో నిర్వహించిన పోటీ పరీక్షలను రద్దు చేసింది.
4. శ్రీలంకతో మొదటి టెస్ట్ లో భారత జట్టు 178 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంలో నిలిచింది.

---------------------------------

**SITHARAMAN-NICDIT MEET**

మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేవలం అనుమతులు ఇవ్వడంతో సరిపెట్టకుండా, వాటిని సకాలంలో పూర్తి చేయడం, భూ కేటాయింపులు, పెట్టుబడులు ఉత్పత్తిని ప్రారంభించడంపై ఇకపై ప్రధాన దృష్టి పెట్టాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. భూమి, కనెక్టివిటీ, యుటిలిటీస్, చట్టపరమైన అనుమతులు ప్రాజెక్ట్-నిర్దిష్ట స్పెషల్ పర్పస్ వెహికల్స్ అధికారాలకు సంబంధించిన అడ్డంకులను రాష్ట్రాలు వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు. న్యూఢిల్లీలో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ అపెక్స్ మానిటరింగ్ అథారిటీ మూడవ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సమావేశంలో, తయారీ రంగాన్ని విస్తరించడానికి, లాజిస్టిక్స్ పోటీతత్వాన్ని బలపరచడానికి ప్రపంచవ్యాప్తంగా పోటీపడే పారిశ్రామిక ఆవరణలను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వ వ్యూహంలో పారిశ్రామిక కారిడార్లు ఒక కీలకమైన భాగమని ఆర్థిక మంత్రి చెప్పారు. 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని ఆమె అన్నారు. PM గతిశక్తి ద్వారా సమగ్ర ప్రణాళిక పెట్టుబడిదారులకు అనుకూలమైన భూ కేటాయింపు విధానాలను నిరంతరం ఉపయోగించుకోవాల్సిన అవసరాన్ని కూడా ఆమె చెప్పారు. కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులను మరింత వేగంగా, ఫలితాలు సాధించే దిశగా అమలు చేయాలని, సకాలంలో పెట్టుబడులు పెట్టడం కార్యకలాపాలు ప్రారంభించడంపై ఎక్కువ దృష్టి పెట్టాలని కోరారు. భారత వివిధ దేశాలతో సంతకాలు చేసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కూడా పాల్గొన్నారు.

**NSD**

**----------------------------**

**SHAH-TERROR NETWORK**

స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు ISI మద్దతు గల షాహజాద్ భట్టీ ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 200 మందికి పైగా కార్యకర్తలను అరెస్టు చేయడం ద్వారా విధ్వంసక దాడి కుట్రలను ప్రభుత్వం భగ్నం చేసిందని ఆయన పేర్కొన్నారు. 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భద్రతా బలగాలు సమన్వయ ఆపరేషన్‌లు నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛిన్నభిన్నం చేశాయని, ఇది ఉగ్రవాదంపై భారతదేశం యొక్క జీరో-టాలరెన్స్ విధానానికి అద్భుతమైన ఉదాహరణ నిలిచిందని సోషల్ మీడియాలో చెప్పారు. ISI నిధులతో నడిచే ఈ ఉగ్రవాద బృందం నుండి IEDలు, పాకిస్తాన్ ఆర్డెన్స్ ఫ్యాక్టరీ గుర్తులు గల గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, నిఘా కోసం ఉపయోగించిన CCTV కెమెరాలు వంటి భారీ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

**NSD**

**----------------------------**

**SC- ELECTION BLACK MONEY**

ఎన్నికల సమయంలో పట్టుబడిన అక్రమ నగదు  నల్లధనానికి సంబంధించిన క్రిమినల్ కేసులను సకాలంలో దర్యాప్తు చేసి త్వరగా ముగించాలని సుప్రీంకోర్టు అధికారులను ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో నల్లధనం ప్రజాస్వామ్యాన్ని, చట్టబద్ధమైన పాలనను దెబ్బతీస్తుందని జస్టిస్ సంజయ్ కరాల్  జస్టిస్ ఎన్.కె. సింగ్ తో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన నగదు లేదా ఆస్తుల స్వాధీనాన్ని 24 గంటల్లోపు జిల్లా మేజిస్ట్రేట్, అదనపు జిల్లా మేజిస్ట్రేట్ లేదా సమర్థుడైన కోర్టుకు నివేదించాలని, ఆ స్వాధీనానికి గల కారణాలను తెలపాలని కోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తు అధికారి ఏడాదిలోగా దర్యాప్తును పూర్తి చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని, ఇటువంటి దర్యాప్తులకు సంబంధించి త్రైమాసిక స్థితి నివేదికలను సమర్పించాలని, అలాగే స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు పట్టుకున్న 10 లక్షల రూపాయలకు పైగా నగదు వివరాలను ఆదాయపు పన్ను అధికారులకు అందజేయాలని కోర్టు పేర్కొంది. బళ్లారిలో జరిగిన 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో పెద్దఎత్తున నల్లధనం పట్టుబడిన ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సందర్భంగా సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది.

**NSD**

**-----------------------------**

**KHARIF CROPS- AUGUST DATA**

ఈ నెల 14 నాటికి ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణం వెయ్యి లక్షల హెక్టార్లకు పైగా నమోదైంది. ఇందులో వరి పంట 379 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేయగా, నూనె గింజలు 184 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో వేశారని వ్యవసాయ  రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలియచేసింది. శ్రీ అన్న (చిరుధాన్యాలు)  ముతక ధాన్యాలు 172 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. పత్తి సాగు సుమారు 107 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో జరిగింది.

**NSD**

**-----------------------------**

**JHARKHAND-PROTEST**

జార్ఖండ్‌లో జేపీఎస్సీ, జేఎస్ఎస్సీ అభ్యర్థుల 24 రోజుల నిరసనల అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం 2024 జేఎస్ఎస్సీ-సీజీఎల్ పరీక్షను టీడీపీఎల్ ఏజెన్సీ నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలను రద్దు చేసింది. ప్రత్యేక మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నిన్న సాయంత్రం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. 2014 నుండి జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, జార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పరీక్షలపై సమగ్ర విచారణకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అయితే, ఈ నిర్ణయం కేవలం మొదటి అడుగు మాత్రమేనని విద్యార్థి నాయకుడు పియూష్ కుమార్ తెలిపారు. 11 నుండి 13వ జేపీఎస్సీ పరీక్షలు సీబీఐ విచారణకు సంబంధించి నిరసనకారుల డిమాండ్లు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

**------------------------------**

**JOSHI- NTA MEETING**

ఇదిలా ఉండగా విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న న్యూఢిల్లీలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) డైరెక్టర్ జనరల్ ఇతర సీనియర్ అధికారులతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో, నిర్ణయించిన పరీక్షా నిబంధనలను కచ్చితంగా పాటించేలా చూడాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో, ఇటీవలి సమస్యల నేపథ్యంలో NTA తీసుకున్న చర్యల గురించి అధికారులు మంత్రికి వివరించారు. NTA నుండి 50 మందికి పైగా సిబ్బందిని తొలగించినట్లు వారు మంత్రికి తెలిపారు. పది కొత్త ప్రొఫెషనల్ లీడర్‌షిప్ పోస్టులకు ప్రకటన జారీ చేసి వారిని విధుల్లోకి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**NSD**

**------------------------------**

**BJP - OFFICE BEARERS:**

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నిన్న పార్టీ కొత్త జాతీయ కార్యవర్గ బృందాన్ని ప్రకటించారు. వసుంధర రాజే సింధియా, తీరత్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ జయ్ పాండా, సర్దార్ మన్‌ప్రీత్ సింగ్ బాదల్ రేఖా వర్మలతో సహా 13 మందిని

జాతీయ ఉపాధ్యక్షులుగా నబీన్ నియమించారు. కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ పార్టీ జాతీయ కోశాధికారిగా నియమితులయ్యారు. బి.ఎల్. సంతోష్ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. వినోద్ తావ్డే, సునీల్ బన్సల్, స్మృతి ఇరానీ బిప్లబ్ కుమార్ దేబ్‌తో సహా ఎనిమిది మంది పార్టీ నేతలను జాతీయ ప్రధాన కార్యదర్శులుగా నబీన్ నియమించారు.

**NSD**

---------------------------

**EVE- IMD**

జార్ఖండ్‌లో ఈరోజు అత్యంత భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ  రెడ్ అలర్ట్ జారీ చేసింది. బిహార్, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా  పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లలో రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక  అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

---------------------------

**KERALAM-VIZHINJAM SEA PORT**

కేరళలోని నౌకాశ్రయం నుండి నేరుగా ఎగుమతులు, దిగుమతులు నేడు ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ ఉదయం 10.45 గంటలకు ఈ సేవలను లాంఛనంగా ప్రారంభిస్తారు. కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్  జలమార్గాలు శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. വിഴിഞ്ഞం పోర్ట్ ఆపరేషన్లలో కొత్త దశకు నాంది ప పలుకుతూ, ఇక్కడి నుండి నేరుగా కార్గో ఎగుమతులు, దిగుమతులు నేటి నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇప్పటివరకు വിഴിഞ്ഞం ప్రధానంగా అంతర్జాతీయ ట్రాన్స్‌షిప్‌మెంట్ హబ్‌గా మాత్రమే పనిచేసింది.

NSD

----------------------------

**TEST CRICKET- IND VS SL**

పురుషుల క్రికెట్‌లో, గాలేలో శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మూడో రోజు ముగిసే సమయానికి 178 పరుగుల ఆధిక్యాన్ని సాధించిన భారత్, నాలుగో రోజు ఆటలో తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 462 పరుగులకు ఆలౌట్ కాగా, ఓవర్‌నైట్ స్కోరు 460/9 వద్ద కేవలం రెండు పరుగులు మాత్రమే జోడించగలిగింది. భారత్ తరఫున దేవదత్ పడిక్కల్ 167 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కేఎల్ రాహుల్ 82 పరుగులు, ధ్రువ్ జురెల్ 51 పరుగులు చేశారు.

NSD

----------------------------

**DURAND CUP**

డ్యూరండ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో షిల్లాంగ్ లాజంగ్‌పై 5-2 గోల్స్ తేడాతో విజయం సాధించి నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సి సెమీఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో నార్త్‌ఈస్ట్ యునైటెడ్ వరుసగా నాల్గోసారి డ్యూరండ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది.

NSD

----------------------------

**SITHARAMAN-NICDIT MEET**

Union Finance Minister Nirmala Sitharaman has said that the focus must now move beyond project approvals to the timely completion of infrastructure, land allotment, investment, and commencement of production. She urged states to resolve bottlenecks related to land, connectivity, utilities, statutory clearances, and the powers of project-specific Special Purpose Vehicles. The Finance Minister said yesterday this while chairing the 3rd Meeting of the Apex Monitoring Authority of the National Industrial Corridor Development and Implementation Trust in New Delhi. During the meeting, the Finance Minister highlighted Industrial Corridors as an important pillar of the Government of India's strategy to expand manufacturing, strengthen logistics competitiveness, and foster

globally competitive industrial ecosystems. She said that Industrial Corridor development should be taken forward in the spirit of Team India. She also stressed the need for integrated planning through PM GatiShakti and the continued use of investor-friendly land allotment mechanisms. Union Commerce and Industry Minister Piyush Goyal advocated for faster, outcome-oriented implementation of Industrial Corridor projects, with a greater focus on timely investment and operationalization. He called for focused investor outreach and stronger marketing of industrial nodes, including leveraging opportunities arising from India's Free Trade Union Minister for Ports, Shipping and Waterways, Sarbananda Sonowal participated.

**SC- ELECTION BLACK MONEY**

The Supreme Court has directed authorities to ensure timely investigation and conclusion of criminal cases involving suspected black money seized during elections. A bench of Justices Sanjay Karol and N K Singh said black money in the electoral process can compromise democracy, the rule of law and the electoral process itself. The court directed that election-related seizures of cash or assets must be reported to the District Magistrate, Additional District Magistrate or competent court within 24 hours, along with reasons linking the seizure to a suspected electoral offence. It said, the investigating officer must make every effort to complete the probe within one year and any delay must be recorded and reported to the Election Commission. The court also directed quarterly status reports on such investigations and said cash seizures of more than 10 lakh rupees by Static Surveillance Teams must be reported to income tax authorities. The directions came as the Apex court was hearing a Karnataka government plea related to large-scale black money seizures during the 2014 Lok Sabha elections in Bellary.

**JHARKHAND-PROTEST**

In Jharkhand, following a 24-day protest by JPSC and JSSC aspirants, the state government has canceled the 2024 JSSC-CGL examination and all competitive examinations conducted by the TDPL agency. Chief Minister Hemant Soren announced the decision yesterday evening after chairing a special Cabinet meeting. The state government has also ordered a

comprehensive probe into recruitment examinations conducted by the Jharkhand Public Service Commission (JPSC) and the Jharkhand Staff Selection Commission (JSSC) since 2014. However, student leader Piyush Kumar stated that the decision was only the first step. He added that the protesters' demands regarding the 11th to 13th JPSC examinations and a CBI probe are still pending.

**KHARIF CROPS- AUGUST DATA:** The Ministry of Agriculture and Farmers Welfare has informed that the progress of area coverage under Kharif Crops has recorded more than one thousand lakh hectare area as of 14th of this month. It added that the rice has been grown over more than 379 lakh hectare area, while Oilseeds was sown over more than 184 lakh hectare area. According to the Ministry, Shri Anna cum Coarse cereals were cultivated in over 172 lakh hectare area. It added that more than 107 lakh hectare area was covered with Cotton.

**EVE- IMD**

India Meteorological Department (IMD) has issued a red colour warning for very heavy rainfall to extremely heavy rainfall over Jharkhand for tomorrow. The Weather Agency forecast heavy to very heavy rainfall over Bihar, Chhattisgarh, East Madhya Pradesh, Himachal Pradesh, Odisha and West Uttar Pradesh tomorrow. The Met Department also predicted thunderstorms accompanied with lightning and gusty winds over Gujarat, Andhra Pradesh, Telangana, Karnataka and Andaman and Nicobar Islands for next two to three days.

**KERALAM-VIZHINJAM SEA PORT**

In Keralam, direct exports and imports from Vizhinjam Sea Port will begin today. Chief Minister VD Satheesan will inaugurate the service at 10.45 AM. Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal will be the chief guest. "***Direct exports and imports of cargo through Vizhinjam Port in Keralam will begin today, marking a new phase in the port's operations. Until now, Vizhinjam has functioned primarily as an international transshipment hub.***

**TEST CRICKET- IND VS SL**

In Men's Cricket, India will look to press home their advantage against Sri Lanka on the fourth day of the first Test in Galle, after taking a commanding lead of 178 runs at the end of Day Three. Earlier, India were dismissed for 462 in their first innings after adding just two runs to their overnight total of 460 for nine. Devdutt Padikkal top-scored with 167, while KL Rahul made 82. The second and final Test of the series will be played in Colombo from the 23rd of this month.

**DURAND CUP**

NorthEast United FC staged a remarkable second-half comeback to defeat Shillong Lajong 5-2 and enter the semi-finals of the Durand Cup football tournament. With the win, NorthEast United have reached the Durand Cup semi-finals for the fourth consecutive time.